## మాల్దీవ్స్ రాష్ట్రపతి ఎన్నికలపై మాల్దీవ్స్ సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకటన

అక్టోబర్ 1, 2013

7 సెప్టెంబర్ 2013 న జరిగిన మొదటి రౌండ్ రాష్ట్రపతి ఎన్నికలను రద్దు చేస్తూ మరియు మరల కొత్తగా ఎన్నికలకు సమయము నిర్ణయిస్తూ మాల్దీవ్స్ సుప్రీం కోర్ట్ 7 అక్టోబర్ 2013 న వెలువరించిన తీర్పు ను మేము చూసాము.

మాల్దీవ్స్ కు దగ్గరి స్నేహితునిగా మరియు పక్క దేశముగా, మాల్దీవ్స్ లో ప్రజాస్వామ్య ప్రక్రియ మరియు సంస్థలు బలపడాలని భారత్ ఎల్లప్పుడు ఆశిస్తుంది, ఆగిపోయిన ఎన్నికల ప్రక్రియ మరల మొదలవటం ముఖ్యమని మేము నమ్ముతున్నాము. మాల్దీవ్స్ ప్రజానీకం యొక్క కోరికలు మరియు ఆశలకు అనుగుణముగా కొత్త రాష్ట్రపతి ఎన్నుకోవటానికి సుప్రీం కోర్ట్ తీర్పులో చెప్పిన కొత్త ఎన్నికల తేదీలకు కట్టుబడాలని మేము గట్టిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

ఈ మధ్య జరిగిన రాజకీయ హింసను మేము గర్హిస్తున్నాము మరియు రాజ్యాంగేతర చర్యలను విడనాడి, శాంతి మరియు నిశ్శబ్దత పాటించాలని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాము.

మాల్దీవ్స్ లో ఎన్నికలు స్వేచ్ఛ, సరియైన పద్ధతిలో అందరినీ కలుపుకొని నమ్మకంగా శాంతిపూర్వకమైన వాతావరణములో జరిగి మాల్దీవ్స్ రాజ్యాంగము నిర్ణయించిన విధముగా నవంబర్ 11, 2013 కల్లా సులభంగా అధికార మార్పిడి జరగాలని మేము అన్నీ వర్గాలని ప్రోత్సహిస్తున్నాము. పూర్వ రాష్ట్రపతి నషీద్ రాష్ట్రపతి పదవికి పోటీ చెయ్యనివ్వకుండా అవుతున్న ప్రయత్నాలను ఖండిస్తూ మాల్దీవ్స్ రాష్ట్రపతి చేసిన ప్రకటనను మేము స్వాగతిస్తున్నాము.

మాల్దీవ్స్ లో ఎన్నికలు విజయవంతము కావడానికి మాల్దీవ్స్ ప్రభుత్వముతో మరియు వారి సంస్థలతో కలసి పనిచేస్తానన్న మాటకు భారత్ ఎప్పుడు నిలబడే వుంటుంది.

న్యూ ఢిల్లీ

అక్టోబర్ 1, 2013